విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, అక్టోబరు 2025

ప్రజల పక్షపాతి కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్

ఘనంగా 37వ వర్ధంతి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ ప్రజల పక్షపతి అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం సీపీఐ అనంతపురం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదాశివన్ 37వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు చిరుతలు మల్లికార్జున, రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అనితర సాధ్యమైన కృషిచేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ అని కొనియాడారు. హరిజనోద్యమ నాయకుడు, కమ్యూనిస్టుగాను సదాశివన్ సేవలు ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఉన్నంతకాలం నిలిచిపోతాయన్నారు. చిన్న వయసులోనే కిరాణా దుకాణంలో గుమస్తాగా పని చేస్తూ జాతీయ ఉద్యమానికి స్ఫూర్తి కలగ జేయడం ఆ మహా వ్యక్తికే సాధ్యమైందన్నారు. హరిజను లను అంటరానివారీగా సమాజానికి దూరంగా ఉచ్చుతున్న వ్యవస్థపై తిరగబడడమే కాకుండా వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎర్రమల కొండప్పతో కలిసి అనంతపురం నగరం సాయినగర్‌లో హరిజన హాస్టల్ స్థాపించి రైతులు దగ్గరకు వెళ్లి ధాన్యం సేకరించా రన్నారు. అగ్రకుల శక్తుల ప్రాధాన్యాన్ని తగ్గించకుండా దళిత బడుగు వర్గాల సమాజ అభివృద్ధిలో బాగస్వాములను చేయడం సాధ్యం కాదని ఆయన భావించి అనేక ఉద్యమాలు చేపట్టారన్నారు. రైతు హక్కులకై యాత్ర చేపట్టి ఆందోళన చేపట్టరన్నారు. జిల్లా రాజకీయాలలో రాజకీయ శిక్షణ తరగతులు సంప్రదాయాన్ని ప్రవేశపట్టరన్నారు. యువజన సంఘం తరపున స్టడీ సర్కిల్స్ పెట్టి 15 రోజులకు 30 రోజులకు యువకులకు క్లాసులు నిర్వహించేవారాని తెలిపారు. జిల్లాలో పార్టీ శాఖ ఏర్పాటు చేయడంలోనూ కార్యకర్తలు తయారు చేయడంలోనూ అలుపెరుగని కృషి చేశారన్నారు. ఐదుకల్ సదాశివన్ అంటే మనసా, వాచా, కర్మణా ఒకటే చెప్పేదని ఆచరించేవారు. స్వచ్ఛమైన రాజకీయ జీవితం గడిపారని, బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల అంకితభావంతో ముందుకు సాగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, నగర కార్యదర్శి శ్రీరాములు, సింగనమల నియోజకవర్గం కార్యదర్శి కత్తి నారాయణ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణ, రాజేష్‌గౌడ్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు రాయుడు, కుల్లాయిస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, రూరల్ మండల సహాయ కార్యదర్శి దుర్గా ప్రసాద్, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ, శాఖా కార్యదర్శులు ప్రసాద్ అకులప్ప, అదేన్న పాల్గొన్నారు.

హరిజనోద్యమ నాయకుడిగా ..

విశాలాంధ్ర-రాయదుర్గం: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం రాయదుర్గం ప్రాంతవాసి, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు నేత ఐదుకల్లు సదాశివన్ వర్ధంతిని సీపీఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొత్రేష్ మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అనితర సాధ్యం కాని కృషి చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ అని కొనియాడారు. హరిజనోద్యమ నాయకుడిగా సదాశివన్ సేవలు ఉమ్మడి జిల్లాలో ప్రజలు ఉన్నంతకాలం నిలిచిపోతాయని అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి స్వాతంత్రం కోసం బిటిషర్లతో పోరాడి జైలు జీవితం గడిపారని తెలియజేశారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవీంద్రనాథ్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి తాలూకా అధ్యక్షులు కుమార్, సీపీఐ నాయకులు దుర్గన్న, నాగయ్య, తేజ, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సదాశివన్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: స్వాతంత్ర ఉద్యమ నాయకులు, హరిజన ఉద్యమ నిర్మాత, వేల ఎకరాలు శివయజమా భూమిని పేద ప్రజలకు పంచిన భూ పోరాట యోధులు, పేదల పక్షపాతి కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ అని నియోజకవర్గ కార్యదర్శి జి.గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కళ్యాణదుర్గంలోని సిపిఐ ఆఫీస్‌లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్థాపించిన కేశవ విద్యానికేతన్‌ను డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు అన్నారు. రైతాంగ సమస్యలపైన ఎన్జీ రంగాతో కలిసి రైతులతో అనేక సదస్సులు నిర్వహించారు అన్నారు. జిల్లాలో మొదటిసారి కమ్యూనిస్టు సభ్యత్వం స్వీకరించిన వ్యక్తి కామ్రేడ్ ఐదుకల్లు సదాశివను అన్నారు. కామ్రేడ్ సదాశివన్ జాతీయ ఉద్యమంలో నాలుగు సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపారు అన్నారు. పేరూరు, బైరవాణి తిప్ప, చన్నరాయగుడి, పెన్నా ముకుధ్వతి, ప్రాజెక్టుల కోసం రైతు ఉద్యమాలను నిర్మించారు అన్నారు. ఆశయ సాధననే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్, తిమ్మప్ప, మారుతి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్, గోపి, మోహన్, జగదీష్ పాల్గొన్నారు.

సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-ఉరవకొండ : స్వాతంత్ర సమరయోధుడు ఐదుకల్లు సదాశివన్ గొప్ప పోరాట యోధుడని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఆయన 37వ వర్ధంతిని ఆదివారం ఉరవకొండలో సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, హరిజనోద్యమ నాయకుడిగా, ప్రజాసేవకుడిగా, కమ్యూనిస్టుగా సదాశివన్ ఎంతగానో సేవలు అందించారన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఐదుకల్లు సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన ఆశయాలను యువ కమ్యూని స్టులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుల్తాన్, గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య సుబ్రహ్మణ్యం, రాజు, తోపుదు బండ్లు యూనియన్ నాయకులు చక్రధర్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమాల్లో కీలకపాత్ర

విశాలాంధ్ర-తాడిపత్రి : ఐదుకల్లు సదాశివన్ కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని వ్యకాసం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం గన్నెవారిపల్లి పంచాయతీ లోని అన్నపూర్ణమ్మ కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య ఆధ్వర్యంలో ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగ టి.రంగయ్య పాల్గొని సదాశివన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాల నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మహా మనిషి ఐదుకల్లు సదాశివన్ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి దళితుల పక్షాన నిలబడి ఎన్నో ఉద్యమాలు చేసిన మహా గొప్ప వ్యక్తి ఐదుకల్లు సదాశివన్ అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సూర్యనారాయణ, గోపాలకృష్ణ, రామలక్ష్మి, సుంకమ్మ, చెన్నమ్మ, నాగరాజు, రవీందర్ పాల్గొన్నారు.

గుంతలమయంగా గుంతకల్లు-బళ్లారి రోడ్డు..

ట్రాఫికర్‌తో వాహనదారుల అవస్థలు
నిద్రపోతున్న ఆర్అండ్‌బి అధికారులు

విశాలాంధ్ర-గుంతకల్ : స్థానిక బిరప్ప గుడి నుండి బళ్లారి, ఉరవకొండ, ఆలూరు కలిపే రోడ్డు దారుణంగా మారింది. అడుగడుగుకూ గుంతలు తేలాయి. ఈ కారణంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోవాళ్లు తీవ్ర ఇబందులు ఎదుర్కొంటున్నారు. కాగా పోలీస్ శాఖ నుండి వాహన మిత్ర పేరుతో ఆటోల నుండి రూ.50ల నుండి రూ.100 వసూలు చేస్తున్నారు. రోడ్డు మాత్రం బాగుచేసే వారు కరువయ్యారు. మోకాలు లోతులో గుంతల మాయమై వర్షం నీరుతో గుంతలు నిండిపోయి ఉన్నాయి. ఈ రోడ్డులో దాటడానికి భారీ వాహనాలు నెమ్మదిగా వెళ్లడంతో వెనక వస్తున్న వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బళ్లారి రైల్వే గేటు సమీపంలో మోకాలు లోతుపైనే గుంతలు ఉండడంతో రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. ఒక సందర్భంలో రైల్వే గేట్‌లో ఆర్టీసీ బస్సు గుంతలో ఇరుక్కుని పెద్ద ప్రమాదం తప్పింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో గుంతలు లేని రోడ్డు నిర్మిస్తామని చెప్పారని, అయితే రోడ్ల మరమ్మతులు చేయడంతో ఆర్అండ్‌బీ అధికారులు ఏ కోశానా పట్టించుకోవడం లేదని వాహనదారులు, పట్టణ వాసులు మండిపడుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

చందన గ్రామంలో ఓ ఇంట్లో చోరీ

బంగారం వెండి...
రూ.8 వేల నగదు దొంగతనం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని చందన గ్రామంలో ఆర్టీసీ కండక్టర్ ఈడిగ ఆనంద్ ఇంటిలో ఆదివారంచోరీ జరిగింది. ఆర్టీసీ డిపోలో ఆనంద్ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులు తమ పనుల నిమిత్తం ఇంటికి తాళాలు వేసి బంధువుల ఊర్లకు వెళ్లారు . ఇంట్లో ఎవరు లేరని గ్రహించి ఇంటికి తాళాలు వేసి ఉండడం తో దొంగలు వాకిలి తాళాలు పగలగొట్టి మూడు తులాల బంగారు, 10 తులాల వెండి ఆభరణాలతో పాటు 8000 రూపాయలు నగదును అపహరించారు. ఆనంద్ ఉద్యోగరీత్యా తన విధులు ముగించుకొని ఇంటికి రావడంతో ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో చెల్లా చెదురుగా పడి ఉన్న దుస్తులు వస్తువులను చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు . కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవడంతో ఇంటిలోని బీరువాలో ఉన్న 3 తులాల బంగారు 10 వెండి తోపాటు 8వేల రూపాయల నగదు దొంగతనం జరిగినట్లు బాధితులు వాపోయారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.600 కూలి, 200 రోజులు పనిదినాలు ఇవ్వండి..

విశాలాంధ్ర-పామిడి : స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఐదవ మండల మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ మహాసభలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా మల్లేష్, అధ్యక్షులుగా శివకుమార్ కార్యదర్శిగా శేషు ఉపాధ్యక్షులుగా గోవిందు, పెద్ద ఎర్రిస్వామి, సహాయ కార్యదర్శిగా చంద్రహరి కోశాధికారిగా రాజ్యలక్ష్మి మండల కమిటీ సభ్యులుగా రామాంజనేయులు హుస్సేన్ సాలమ్మ సురేంద్ర తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గత పోరాటాలను సమీక్షించి, కూలీల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు ఉపాధి హామీ కింద ప్రతి జాబ్ కార్డుకు 200 పని దినాలు, రోజుకు రూ.600ల వేతనం తప్పక ఇవ్వాలని, రెండు పూటలా పని విధానాన్ని, పని వద్ద సౌకర్యాల లేమిని తక్షణమే రద్దు చేయాలని, వారం వారం వేతనాలు చెల్లించాలని, వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నిరుపేద కుటుంబాలకు మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, ఇల్లు లేని పేదలకు ప్రభుత్వమే రూ.6 లక్షలతో ఇళ్లను నిర్మించాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.

ప్రాణం తీసిన ఈత సరదా

నీట మునిగి పదో తరగతి విద్యార్థి మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని బొల్లనగుడ్డం గ్రామ సమీపంలోని వేదవతి హగిరి నీటిలో మునిగి పదవ తరగతి విద్యార్థి శివకుమార్(15) మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. శనివారం రెండో శనివారం పాఠశాలకు సెలవు కావడంతో విద్యార్థి ఐదుగురు స్నేహితు లతో కలిసి సరదాగా వేదవతి హగరి మడుగులో ఈతకొట్టేం దుకు హగరికి వెళ్ళాడు. మధ్యాహ్నం నుంచి ఇంటికి రాకపోవ డంతో రాత్రంతా తల్లిదండ్రులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున వేదవతి హగిరిలో శవమై తేలాడని కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యార్థి గోవిందవాడ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు శవాన్ని బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. అయితే తల్లిదండ్రులు తమ కుమారుడు మృతిపై అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు.

మాళాపురం సబ్‌స్టేషన్లో అత్యధిక ఓల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోని మాళాపురం సబ్ స్టేషన్లో గతంలో 5కే మెగా వాట్స్ మాత్రమే అందుతున్న విద్యుత్‌ను తాజాగా 8కే మెగా వాట్స్‌కు పెంచారు. ఈ నిర్ణయం గ్రామ ప్రజల్లో పెద్ద ఎత్తున ఆనందాన్ని నింపింది. విద్యుత్ సామర్థ్యం పెంచడం వల్ల గ్రామంలోని అన్నిరంగాల్లో అభివృద్ధి వేగం పుంజుకుంది. వ్యవసాయం, అన్ని రంగాలకు మరింత లబ్ధి చేకూరేలా మార్పు వచ్చింది. గతంలో రైతులకు ఓల్టేజ్ సమస్య ఉండేది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు పయ్యావుల సోదరుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ స్పందించి అధికారులతో మాట్లాడి 5000 మెగా వాట్స్ ట్రాన్స్‌ఫార్మర్ తీసేసి 8 వేల వాట్స్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. పయ్యావుల సోదరులకు, విద్యుత్ విభాగానికి విడపనకల్లు, మాళాపురం గ్రామలకు చెందిన సర్పంచులు, రైతులు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, టీడీపీ మండల కన్వీనర్ బి.డి.చిన్న మారయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఏడీఓ కుటుంబానికి అండగా ఉంటా

ఎమ్మెల్యే అమిలినేని..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం పట్టణం ఇంచార్జ్, కళ్యాణదుర్గం రూరల్ ఏడీఈ గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు, ఆయన కుమారుడు బాలాజీతో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదివారం మాట్లాడారు. కుటుంబ సభ్యులతో కాన్ఫరెన్స్ కాల్ లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తిరుపతి సీఎమ్ డీ సంతోష్ రావుతో మాట్లాడించి తండ్రి ఉద్యోగం తనకి వచ్చేలా చూస్తామని, అలాగే కుటుంబానికి ఆయన తరుపున అందాల్సిన బెనిఫిట్స్ అన్ని త్వరగా అందిస్తామని భరోసా ఇచ్చారు.. తాము ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

సుప్రీంకోర్టు జడ్జిపై దాడి దుర్మార్గం

విశాలాంధ్ర-ఉరవకొండ: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయిపై కోర్టు ఆవరణంలో దాడికి ప్రయత్నించిన న్యాయ వాది రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. ఆదివారం ఉరవకొండ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో ఉన్న వ్యవస్థలన్నీ రాజ్యాంగ బద్ధంగా నడవని సందర్భాలలో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునే విధంగా రాజ్యాంగం న్యాయవ్యవస్థకు ప్రత్యేక అధికారాలు కట్టబెట్టిందని పేర్కొన్నారు. అలాంటి అత్యున్నత న్యాయ వ్యవస్థకు ప్రథమ ప్రతినిధిగా ఉన్న న్యాయ మూర్తిపై దాడికి ప్రయత్నించడం క్షమించరాని నేరం అన్నారు. వందలాది మంది న్యాయ కోవిదుల సమక్షంలో సిజెఐపై దాడికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ దేశంలో ఎక్కడా న్యాయవాద వత్తి చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతోన్మాదుల దుశ్చర్యలను ఖండించాలని తెలిపారు.

గుండెపోటుతో ఏడీఈ మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం ట్రాన్స్‌కో ఏడీఈ వెంకటసుబ్బయ్య (55) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వగ్రామం కడపలో ఉండగా శనివారం మధ్యాహ్నం ఛాతినొప్పి రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 7న కళ్యాణదుర్గం ట్రాన్స్‌కో ఏడీఈగా విధుల్లో చేరిన వెంకటసుబ్బయ్య వృత్తిలో మంచిపేరు తెచ్చుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. వెంకటసుబ్బయ్య మృతి పట్ల డిఈ రాజశేఖర్, ఎస్ఈ శేషాద్రి శేఖర్‌లు, స్థానిక ట్రాన్స్‌కో సిబ్బంది సంతాపం ప్రకటించారు.

కోటి సంతకాల కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుత్తి : స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆదివారం వైసీపీ పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కరపత్రాలను ఆవిష్కరించారు. వైసిపి పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నేమతాబాద్ రఘు నాథ్ రెడ్డి,వైసిపి పట్టణ, మండల మాజీ కన్వీనర్లు గోవర్ధన్ రెడ్డి, హుస్సేన్ పీరా మాట్లాడుతూ.. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య, విద్య, పేదోడికి వైద్య సేవలు దూరం చేసేందుకు కూటమి సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు. ఈ క్రమంలో ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఈనెల 10 నుంచి నవంబర్ 22న వరకు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై పలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వైసీపీ పట్టణ కన్వీనర్ కప్పల మధుసూదన్ రెడ్డి, వైసీపీ పట్టణ మండల మాజీ కన్వీనర్లు గోవర్ధన్ రెడ్డి, పీరా, వైసీపీ మండల ఉపాధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : బొమ్మనహాళ్ ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 13వ తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు ఎం పీపీ పద్మఅధ్యక్షతన, మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ ఆదివారం తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. సమావేశంలో మండలంలో జరిగిన అభివృద్ధి పనులు, చేయాల్సిన పనులు గురించి చర్చ జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన పుట్లూరు సింగిల్ విండో అధ్యక్షులు..

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండల సింగిల్ విండో అధ్యక్షులు గోవర్ధన్ రాజు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. టీడీపీ నా సేవలను గుర్తించి సింగిల్ విండో అధ్యక్షులుగా ఎందుకున్నందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన్ను పలువురు నాయకులు ప్రశంసలతో ఘనంగా సన్మానించారు.

దూరవిద్య డిగ్రీ దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-గుంతకల్లు: ఆంధ్ర యూనివర్సిటీ దూరవిద్య ద్వారా డిగ్రీ పీజీ కోర్సులకు ఆసక్తి గల వారు ఈనెల 15 వరకు చివరి తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దూరవిద్యాలో బి ఏ, బీకాం, బీఎస్సీ, బిబిఎంతో పాటు పీజీలో ఎంఏ, ఎం కం ఎంఎస్సీ, ఎంబీఏ కోర్సులు కూడా ఉన్నాయని అన్నారు. మిగతా వివరాలకు తన సెల్ నెంబర్ 9701263319 కు కాల్ చేసి అడగవచ్చని అన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర- యాడికి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషను కు సమీపంలో వాహనాలను సీఐ ఈరన్న, ఏఎస్సై వెంకటేష్‌లు ఆదివారం వాహనాల తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ , హెల్మెట్ లేనివారికి తగిన అపరాధ రుసుము వేశారు. సీఐ ఈరన్న మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వరాదని, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపైకి వస్తే సీజ్ చేస్తామని తెలిపారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

విశాలాంధ్ర-కూడేరు: ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అసత్య ఆరోపణలు సేయడం మానుకోవాలని టీడీపీ మండల. కన్వీనర్ మురళి. హితవు పలికారు. ఆదివారం కూడేరులోని శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయ కళ్యాణ మండపం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూడేరు టీడీపీ మండల కన్వీనర్ మురళి, టీడీపీ. నాయకులు మాట్లాడుతూ ..వైస్సార్ సీపీ మాజీ.ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కూడేరు. సి.ఐ. రాజు నాలుగు రోజులు క్రిందట ముద్దలాపురం గ్రామానికి చెందిన పూజారులు అనే కొందరు వ్యక్తులు వైసీపీ పార్టీ విడి టీడీపీలో చేరన్నారు..అది ఓర్చుకోలేక పోయాడన్నారు.. అదేవిధంగా ఆ పార్టీ మారిన తర్వాత పూజారి కుటుంబ సభ్యులలో ఒక వ్యక్తి సి.ఐ. రాజుకు పరిచయం ఉండటంతో ఆ వ్యక్తి కూతురుది ఆరోజు పుట్టినరోజు కావడంతో సి.ఐ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుక సందర్భంగా అక్కడ ఉన్న వారి బంధువులు అక్కడకి వచ్చిన వారికి కేక్ ను పంచ్చుకున్నారు. వాటిని. సి.ఐ. టీడీపీ నాయకులు కు కేకే కట్ చేసి తినిపించారు అంటూ అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చేస్తున్నాడన్నారు.. ఇప్పటిదాక పయ్యావుల కేశవ్‌పై నీవు 5 సార్లు పోటీ చేసినా 4 సార్లు ఒడిపోయావు. వైసీపీ అధికారంలో ఉన్నపుడు నీవు అదే పోలీసు అధికారులకు కేక్ కట్ చేసి వారికి తినిపించావు ఆ రోజు నీవు చేసింది తప్పు కాదా. ఈరోజు..సి.ఐ. ఒక చిన్న పాపకు కేక్‌కట్ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని విశ్వేశ్వరరెడ్డి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్వేచ్ఛతోనే ప్రజాస్వామ్యం

సామాజిక కార్యకర్త బి,వెంకటరమణ బాబు

విశాలాంధ్ర-గుమ్మగట్ట : భారత ప్రజాస్వామ్య చరిత్రలో 2005 సంవత్సరం ఒక మైలురాయి అని సామాజిక కార్యకర్త బి,వెంకటరమణ బాబు అభిప్రాయపడ్డాడు. అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం దేశ పాలనను పారదర్శకత వైపు మళ్ళించిందని ఆర్టిఐ కేవలం ఒక పాలన చట్టం కాదని పారదర్శకత,ప్రజా భాగస్వామ్యం, అందరికీ బాధ్యతాయుతం అనే ప్రజాస్వామ్య మూలాలను బలపరిచే ఉద్యమంగా నిలిచిందని అన్నారు.ఈ చట్టం ప్రజాస్వామ్యానికి నూతన శ్వాసనిచ్చిందని ప్రజల చేతుల్లో పౌరాధికారం పెట్టిందని ఆయన తెలిపారు. ఈ చట్టం ప్రారంభమై ఇరవై సంవత్సరాలు అవుతోందని అన్నారు. సమాచార స్వేచ్ఛ ఉన్న దేశమే నిజమైన ప్రజాస్వామ్యం కలిగిన దేశమని ప్రజాస్వామ్యం మరో రెండు దశాబ్దాలుగా మరింత బలంగా ఉండాలంటే సమాచారం ప్రజల హక్కు అని ప్రతి పౌరుడు భావించాలని తెలిపారు.

కాపురాక్స్ అడ్మిన్‌గా లక్ష్మినారాయణ

విశాలాంధ్ర-నార్పల : కాపురాక్స్ అడ్మిన్‌గా పసుపులేటి లక్ష్మినారాయణ ఆదివారం ఎన్నుకున్నారు. బలిజల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ సంఘీయులతో ఏర్పాటు చేసిన కాప్స్ రాక్స్ జిల్లా సమావేశానికి యంగ్ ఇండియా, కాప్‌రాక్స్ ఫౌండర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) పెద్దిరెడ్డి శివభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై సామాజికవర్గం స్థితిగతులపై చర్చించారు. అనంతరం నార్పల మండలానికి చెందిన పసుపులేటి లక్ష్మినారాయణను మండల అడ్మిన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండర్ పెద్దిరెడ్డి శివభాస్కర్ సూచనల మేరకు, ఉమ్మడి జిల్లా అడ్మిన్ పసుపులేటి రమేష్ రాయల్ సహకారంతో మండలంలోని బలిజ కుటుంబీకులందరినీ ఏకతాటిపైకి చేర్చి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం టౌన్ బ్యాంక్ ఛైర్మెన్ జేఎల్ మురళిధర్, రామాంజనేయులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సమన్వయకర్తకు నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : రాయదుర్గం నియోజక వర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అనారోగ్య కారణంగా బెంగళూరు కార్పొరేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుని, డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన సందర్భంగా బెంగళూరులో ఆయన నివాసంలో మెట్టు గోవిందరెడ్డిని పలువరు వైసీపీ నాయకులు పరామర్శించారు. రామాంజనేయులు కన్వీనర్ మాట్లాడుతూ.. మెట్టు గోవిందరెడ్డి ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ రామాంజనేయుల జడ్పిటిసి లోకేష్ సర్పంచ్ కృష్ణ ప్రభాకర్ గౌడ నుంకేష్, నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ రవీంద్రారెడ్డి, శివయ్య వంశీ రాజప్ప తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, అక్టోబరు 2025

లేపాక్షిలో కన్నుల పండువగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-లేపాక్షి: ఆదర్శప్రాయుడు వాల్మీకి జయంతి ఉత్సవాలను కన్నుల పండుగగా లేపాక్షిలో నిర్వహించారు. మండలంలోని లేపాక్షి, గొంగటిపల్లి, శిరివరం గ్రామాల్లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం నంది విగ్రహం నుండి బస్టాండు, మెయిన్బజార్, పాత లేపాక్షి, కురాకులపేట తదితర ప్రాంతాల్లో అత్యంత వైభవంగా ఊరేగింపు చేసారు. జయంతిని పురస్కరించుకుని మహిళలు జ్యోతులు మోసి వారి భక్తిని చాటుకున్నారు. అనంతరం హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ మాట్లాడుతు వాల్మీకి సోదరులందరు ఐకమత్యంగా వుండి వాల్మీకి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికను పంపాలని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా విద్యలో వాల్మీకి బిడ్డలు అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో గుర్తింపు పొంది రాజ్యపాలనకు దగ్గర అవుతారని భక్తులు పేర్కొన్నారు. అయితే లేపాక్షి లో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలు భారీ ఎత్తున విజయవంతమయ్యాయి లేపాక్షికి చెందిన గోవిందు సొంత ఖర్చులతో వేడుకలు నిర్వహించడం పట్ల వాల్మీకి సోదరులు ఆయన ఘనంగా అభినందించి సన్మానించారు..

భద్రతారీత్యా అత్యాధునిక 216 సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నాం..

– ఎమ్మెల్యే సింధూర, ఆర్జే రత్నాకర్, ఎస్పీ సతీష్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల భాగంగా భద్రత రీత్యా అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సింధూర రెడ్డి, ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి శతజయంతి నవంబర్‌లో జరగనున్న నేపథ్యంలో ఆదివారం పుట్టపర్తి ప్రశాంతత భద్రతరీత్యా 216 సీసీ కెమెరాలు ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఎస్పీ సతీష్ కుమార్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు దేశ విదేశీ భక్తులతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పలు రాష్ట్రాల గవర్నర్లు వీఐపీలు రానున్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పుట్టపర్తి ప్రశాంతతను భద్రతను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ముందుండి ఈ కెమెరాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పుట్టపర్తికి విచ్చేసి దేశ విదేశీ భక్తుల భద్రతతో పాటు అసాంఘిక శక్తుల ఆట కట్టించడం, భద్రతను మరింత పటిష్టం చేయడంలో భాగంగా రూ.కోటి 39 లక్షలతో ఈ ప్రాజెక్టును చేపట్టామని సీసీ కెమెరాలకు అనుసంధానంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. పుట్టపర్తి పట్టణం, శివారు ప్రాంతాల్లో 10 కి.మీ వరకు ఈ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నంబర్ ప్లేట్ రిజిస్ట్రేషన్ సిస్టం కెమెరాలు ఏర్పాటు ద్వారా ఏ వాహనాలు వచ్చిన వాటికి సంబంధించిన నంబర్లు డిస్ ప్లే అవుతాయన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ రెండు నైట్ విజన్ డ్రోన్స్ మూడు మామూలు డ్రోన్లు పోలీసు శాఖకు అందజేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, డీఎస్పీ విజయ్ కుమార్, సిఐ శివాంజనేయులు, ఎస్సై లింగన్న, పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలను తప్పక అందించాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, పరిశుభ్రత పరిస్థితులు, ఔషధాల లభ్యత, సిబ్బంది హాజరు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి అందిస్తున్న సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఆసుపత్రి సిబ్బందికి రోగుల పట్ల పూర్తిగా శ్రద్ధ, దయ, సేవాభావంతో కూడిన విధులు, బాధ్యతతో వైద్యులతో పాటు సిబ్బంది తప్పక మెలగాలని తెలిపారు. తప్పనిసరిగా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిమీద ఉందని, పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో తప్పక ప్రభుత్వ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తదుపరి ఆసుపత్రిలోని సమస్యలను వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, హెడ్ నర్సులు, సిస్టర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలబెడతా..

ఎమ్మెల్యే బాలయ్య..

విశాలాంధ్ర-చిలమత్తూరు : చిలమత్తూర్ పంచాయతీ తుమ్మలకుంట గ్రామంలో ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే బాలకృష్ణ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు, ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కార్డులతో పేదలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. నియోజక వర్గాన్ని కూటమి ప్రభుత్వం అండదండలతో ప్రథమ స్థానంలో నిలబెడతానన్నారు, గత వైసిపి ప్రభుత్వ హయాంలో నియోజక వర్గాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు, మెడికల్ కాలేజీ అభివృద్ధిపై వైసీపీ నిర్లక్ష్యంతో వ్యవహరించారు, దీంతో మెడికల్ కాలేజీలు గోడలకే పరిమితం చేశారు, కాలేజీలను ప్రైవేటీకరణ చేసిన వాటిపై ప్రభుత్వం సూపర్వైసింగ్ ఉంటుందన్నారు గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల కోసం దాదాపుగా 200 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు మళ్లీ అధికారంలోకి రావాలన్న ఉబలాటంలో వైసీపీ అనవసర ఆరోపణలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మండల కన్వీనర్ శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, అంజినప్ప, డీలర్ ఆది మూర్తి, నందీష్, బాలాజీ, గంగాధర్, ముద్దన్న, పాల్గొన్నారు.

వైసీపీ విధానంతో మెడిసిన్ విద్యార్థుల భవిత అంధకారం

విశాలాంధ్ర-కదిరి: వైసీపీ విధానంతో మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్ అంధకారం కానుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వైద్య విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని పిపిపి విధానం అమలు చేస్తుంటే నిరంతరం అబద్ధాలు చెప్పి ప్రజల్ని మభ్యపెట్టడం జగన్ మానుకోవాలని హితువు పలికారు. పిపిపి విధానం అమలకు ఆజ్యం పోసింది జగనేనని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని వైద్య విద్యార్థులకు బాసటగా నిలుస్తు న్నారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్ కోసం అప్పట్లో స్వర్గీయ ఎన్టీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజులు రద్దు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అనేక ఇంజనీరింగ్ కళాశాలలు తీసుకొచ్చారని తెలిపారు. చంద్రబాబు నాయుడు చొరవతో ఎంతో మంది ఉన్నత చదువులు చదివిన భారతీయులు అమెరికా కంపెనీల్లో ఉద్యోగాలలో స్థిరపడ్డారని, అలాగే వైద్య విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పిపిపి విధానం అమలకు శ్రీకారం చుట్టి మెడికల్ కాలేజీలో 110 సీట్లు అమలు కాబోతున్నాయన్నారు. జగన్ మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తామని ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను సైతం క్యూలో నిలబెట్టి వారి ద్వారా మద్యం అమ్మకాలు చేపట్టారని ఎద్దేవా చేశారు.

పేదలకు వెలుగు ప్రసాదించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజల కళ్ళకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యమని రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణ, కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ సుదర్శన్ గుప్తా తెలిపారు. వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఆవరణములో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 108 మంది కంటి వైద్య చికిత్సలను చేయించగా అందులో 79 మంది మాత్రమే కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని తెలిపారు. వీరేందరికి శంకరా కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ల వేయించడం జరుగుతుందన్నారు. ఉచిత ప్రయాణం, ఉచిత వసతి ఉంటుందన్నారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింద లూరు పద్మావతమ్మ, కీర్తిశేషులు సిసత్యనారాయణ (సత్య కృపా సిల్క్స్ ధర్మవరం) వారి కుమారులు మల్లికార్జున రాఘవేంద్ర కేదార్నాథ్, వారి కోడలు వ్యవహరించారని తెలిపారు. అనంతరం రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు రోగులకు కంటి డ్రాప్స్‌ను వేసి, కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సత్రశాల ప్రసన్న కుమార్, మనోహర్ గుప్తా, రమేష్ బాబు, పెరుమాల దాస్, చందా జై చంద్ర, శ్రీనివాస్ రెడ్డి, అంబికా పాల్గొన్నారు.

ఇన్‌సాబ్ కమిటీ ఆధ్వర్యంలో గార్మి వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో ఆదివారం సిపిఐ అనుబంధ కమిటీ ఇన్సాబ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే గార్మి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో పకీర్లు దప్పు వాయిద్యాలతో స్వామివారికి పూజలు చేసి వంటకాలను నైవేద్యంగా పెట్టి ప్రజలందరికీ విందు భోజనాలను ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహులు, కిష్టప్ప, వెంకటరాముడు, జాఫర్‌వలి, వెంకటేశులు, నరసింహులు, షీలా నారాయణస్వామి, ఏఐటీయూసీ నాయకులు, కిష్టప్ప, మల్లికార్జున, అనేకమంది సిపిఐ అనుబంధ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు పాంచజన్య శ్రీనివాసులు : మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో ఎంతోమంది ధనికులు ఉన్నప్పటికీ వారెవరికి లేని సేవాగుణం పాంచజన్య శ్రీనివాసులకు ఉందని, సేవా భావంతో ముందుకెళుతున్న మహోన్నత వ్యక్తి అని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ కొనియాడారు. ఆదివారం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో పాంచజన్య భారతి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, హిందూపురం పట్టణంతోపాటు రూరల్ మండలం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల పరిధిలోని వివిధ గ్రామాల వెయ్యి మంది వృద్ధులకు చీరలు ధోతీలు దుప్పట్లను పంపిణీ చేశారు. పాంచజన్య శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జె పి కే. రాములు హాజరయ్యారు. చైర్మన్, ఎంఈఓలు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలను స్థాపించి సంపాదనే లక్ష్యంగా చాలా మంది ముందుకు వెళుతుంటారు. అయితే శ్రీనివాసులు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడంతోపాటు ఎంతో మంది నిరుపేదలకు చేయూత ఇస్తానన్నారు. కరోనా సమయంలో రోగులకు అవసరమైన మందులను, ఇతర సౌకర్యాలను కల్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. సేవా గుణం ఉన్న వ్యక్తి శ్రీనివాసులు అన్నారు కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు సందీప్, పాంచజన్య భారతి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు స్మిత, నందిత, కరస్పాండెంట్ నంద కుమార్, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు వేణుగోపాల్, రియాజ్, పాఠశాల ఏఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి,విజయేంద్ర పాల్గొన్నారు.

జూజారె నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం వాసి, ప్రముఖ డిజైనర్, జాతీయ అవార్డు గ్రహీత జూజారే నాగరాజును రోటరీ క్లబ్ కమిటీ అధ్యక్షులు నాగభూషణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఆవరణములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగానే నాగరాజు చేనేత పరిశ్రమకు చేసిన సేవలు పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా అందుకోవడం మన ధర్మావరానికి గర్వకారణం అని వారు తెలిపారు. అవార్డు గ్రహీత నాగరాజు మాట్లాడుతూ తన చిన్న వయసు నుంచి ఇప్పటివరకు పట్టు చీరలపై దేవుళ్ళు, ప్రముఖ రాజకీయ నాయకులు, మహాభారతం, రామాయణంలోని వివిధ ఘట్టాలను చీరలపై చిత్రీకరించడం ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరమని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చేయూత ఇచ్చినప్పుడే ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధి దిశలో అడుగు పెడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంప్ చైర్మన్ సుదర్శన్ గుప్తా, దాత చిందలూరు రాఘవేంద్ర, సత్రశాల ప్రసన్న కుమార్, శ్రీనివాసుల రెడ్డి, పాల్గొన్నారు.

కరాటేలోనూ ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులకు చదువుతోపాటు కరాటే క్రీడలను కూడా తల్లిదండ్రులు తప్పక నేర్పించాలని ఏపీ పోలీస్ అకాడమీ కోచ్ మురళీకృష్ణారెడ్డి, కదిరి సీనియర్ కరాటే మాస్టర్ అక్బర్ అలీ, హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ లాయర్ సుమలత తెలిపారు. ఆదివారం స్థానిక జీవిఈ జెడ్పీ గర్ల్స్ హైస్కూల్లో ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో 80 మంది విద్యార్థులు బెల్ట్ గ్రేడింగ్ పోటీ పరీక్షలో పాల్గొన్నారు. విజేతలైన 50 మంది విద్యార్థులకు బెల్టు, ప్రశంసా పత్రాలు,, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్, రాహుల్‌కు మల్టీ స్టార్ ఆల్ ఇండియా బుడోకాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్లు ఇనాయత్ భాష, నవ్య శ్రీ, ఉదయ్ ఆధ్వర్యంలో జరిగాయి. తదుపరి పాఠశాల ఉపాధ్యాయ బృందం పిఈటి స్వరూప, సరళ చేతుల మీదుగా పిల్లలకు బెల్టు ప్రశాంశపత్రాలు అందజేశారు. స్పోర్ట్స్ కోట కింద 3 శాతం రిజర్వేషన్, అలానే ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని, కావున ప్రతి ఒక్కరూ కరాటే అండ్ జూడో లాంటి క్రీడాల్లో రాణించాలన్నారు.

పాఠశాలలో కోడిగుడ్లు, రికార్డులు ధ్వంసం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి మండలం కంబాలపర్తి ఎంపీపీ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు స్థానిక ప్రజలు తెలిపిన వివరాల మేరకు పాఠశాలలో ఉన్న కోడి గుడ్లు, బియ్యం, రికార్డులను పూర్తిగా ధ్వంసం చేశారు. రెండు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు ప్రధానోపాధ్యాయుడు రామాంజిని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ ధ్వంసం వారేచేసి ఉంటారని ఊహిస్తున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా విచారణ చేపట్టారు.

నేడు సహకార సంఘం అధ్యక్షుడు ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని తలమర్ల సహకార సంఘం నూతన. అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి, సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తారని. సహకార సంఘం సీఈవో ప్రతాపరెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నందున ఈ కార్యక్రమానికి రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అదుపుతప్పి బోల్తా పడిన లారీ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని వెంకటాపురం సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది బెంగళూరు వైపు నుంచి అనంతపురం వైపు వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది, వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

బంజారా సేవా సంఘం మండలాధ్యక్షుడిగా గంగాధర్

విశాలాంధ్ర-పెనుకొండ: అఖిలభారత బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన బట్టి సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు నాయక్ అధ్యక్షతన బంజారా సేవా సంఘం నూతన కమిటీని ఎంపిక చేసుకున్నారు. పెనుకొండ మండలానికి నూతన అధ్యక్షుడిగా గంగాధర్ నాయకులు ఎంపిక చేశారు. ఉపాధ్యక్షుడిగా విశ్వనాథ నాయక్ ని ఎంపిక చేసామని వీరందరూ బంజారా కులం కోసం పోరాడుతారని బంజరుల హక్కుల కోసం పోరాటాలు చేస్తారని ఎంపికైన వారికి పూలమాలలతో సత్కరించారు. మండల అధ్యక్షుడిగా ఎంపికైన గంగాధర్ మాట్లాడుతూ బంజార సేవా సంఘం కోసం కష్టపడి పనిచేసే బంజారాల హక్కుల కోసం కష్టపడి పని చేస్తానని ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగిన వారి కోసం ముందుండి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది జాతీయ బంజారా సంఘం రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

నేడు మడకశిర ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-రోళ్ల: మడకశిర ఎక్సైంజ్ పోలీస్‌స్టేషన్ ఎదుట సోమవారం ఉదయం 9 గంటలకు వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి మండలంలోని నాయుకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని జడ్పీటీసీ సభ్యులు బి.అనంతరాజు, వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కూటమి సర్కార్ కల్తీ మద్యం తయారీ ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కూటమి సర్కార్ పైన మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నిరసన గళం వినిపిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు ఎంపీపీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు పాలకవర్గం సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు తరలిరావాలన్నారు.

12 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-గోరంట్ల : మండలంలోని బి.ఎన్ తండా సమీపంలో అర్ధరాత్రిలో కొందరు వ్యక్తులు పెద్దఎత్తున పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు గోరంట్ల పోలీసులు మెరుపు దాడులు చేసి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు, ఈ సంఘటనలో 12 మంది పేకాట రాయులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.62 వేల నగదును స్వాధీనం చేసుకొని 7 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బి ఎన్ తండా సమీప పొలాల్లో అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతుండగా దాడులు జరిపినట్లు తెలిపారు, మండలంలో పేకాట, జూదం ఆడినా,ఆడించిన పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించాలని తెలిపారు.

కోడిపందెం ఆడుతున్న వ్యక్తి అరెస్ట్

11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామ సమీపములో గల కొండపైన కోడిపందెం ఆడుతున్నారన్న రహస్య సమాచారముతో రూరల్ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడి చేసి, కోడిపందెం ఆడుతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద రూ.250 తో పాటు 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మరికొంతమంది పరారీలో వెళ్ళిపోయారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి అని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు గ్రామాలలో ఎక్కడైనా జరుగుతూ ఉంటే సమాచారాన్ని రూరల్ పోలీసులకు గాని, మహిళా పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామన్నారు.

పేకాట, కోడిపందాల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు..

9 మంది జూదరులు అరెస్టు.. రూ1,77,500 నగదు, 9,సెల్ ఫోన్లు స్వాధీనం.

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ పర్యవేక్షణలో పట్టణంలోని వై జంక్షన్ సమీపంలో, బాల్ రెడ్డి వైన్ షాప్ పక్కన ఉన్న బిల్డింగ్ పైన పేకాట ఆడుతున్నారన్న రాబడిన సమాచారం మేరకు ధర్మవరం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ తమ సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 9 మంది పేకాటరాయలను అరెస్టు చేయడంతో పాటు రూ 1,77,800 నగదును , 9 సెల్ ఫోన్లు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని, అనంతరం కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా ఉద్యమం తెస్తాం..

విశాలాంధ్ర-ధర్మవరం: సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా ఉద్యమాన్ని తెస్తామని సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి హబి బుర్ రెహమాన్ తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ తెలియని విషయాలు తెలుసుకోవడం, అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేంతవరకు ఈ సమాచార హక్కు చట్టం పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న సమాచారాన్ని మనం హక్కుగా పొందగలుగుతామని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ యంత్రాంగాలలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించుటకు గాను, అవినీతిని అరికట్టుటకు ఒక ఆయుధం లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రజలందరూ న్యాయం పొందాలని వారు తెలిపారు.

నేడు నకిలీ మద్యంపై వైసీపీ ధర్నా

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నకిలీ మద్యం పై ధర్నా నిర్వహిస్తున్నట్లు వైసీపీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలాగా మార్చడం జరిగిందని, ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చిన్నపిల్లలకు విటమిన్ ఏ తినిపించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: చిన్నపిల్లలకు విటమిన్ ఏ పుష్కలంగా ఉన్న వాటిని తప్పనిసరిగా తినిపించాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, జిల్లా వైద్యాధికారి సంకారపు నరసింహులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తాను రిటైర్మెంట్ తీసుకున్నప్పటి నుండి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని తెలిపారు. కంటి పట్ల తాను సర్వీసులో ఉన్నప్పుడు వేలాదిమందికి అవగాహనతో పాటు, కంటి చూపు ప్రాధాన్యతను తెలపడం జరిగిందన్నారు. కంటిలో నలుసు పడితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలే తప్ప, నాటు వైద్యం చేయిస్తే కంటిచూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. దసరాలో బాణాలు వేసుకోవడం, హోలీలో రంగులు చెల్లుకోవడం, దీపావళిలో బాణాసంచా కాల్చడంలోనూ కంటికి దెబ్బ తగలకుండా తల్లిదండ్రులు తమ పిల్లల బట్ట ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు. వృద్ధాప్యంలో చూపు క్రమంగా తగ్గుతూ బట్ట తెర కట్టినట్లు కనిపిస్తుంటే కంటి శుక్లము గాని ప్రమాదకరమైన నీటి శుక్లము(గ్లోకోమా) గాని కావచ్చునని తెలిపారు. కంటి డాక్టర్ వద్ద మాత్రమే సంప్రదించి, చికిత్స ద్వారా కంటి చూపును తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులు కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని, కావున క్రమం తప్పకుండా కళ్ళను ఆరు నెలలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలన్నారు. చిన్న బిడ్డలకు కంటిలో నీరు కారుచున్నచో ప్రారంభ దశలోనే కంటి డాక్టర్ని చూపించి తప్పనిసరిగా సలహాలను పాటించాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులు దగ్గర చూపు, దూరము చూపు, ఇలాంటి వ్యత్యాసాలతో చదువు విషయంలో ఇబ్బందిగా ఉంటే కంటి డాక్టర్ను సంప్రదించాలని తెలిపారు. పిల్లలకు 9వ నెలలో తట్టు టీకాతో పాటు విటమిన్ ఏ ద్రవం ఇప్పించాలని తెలిపారు.

అన్యాయానికి గురైన పార్టీశ్రేణుల కోసమే డిజిటల్ బుక్

విశాలాంధ్ర-గుడిబండ: కూటమి పాలనలో అన్యాయానికి గురైన వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, సామాన్య ప్రజల కోసం పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ లాంచ్ చేశారని మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఈరలక్కప్ప స్పష్టం చేశారు.గుడిబండ వైస్సార్ సర్కిల్ వద్ద వైయస్ఆర్సీపీ డిజిటల్ బుక్ క్యూర్‌కోడ్ పోస్టర్లను ఈరలక్కప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ వైసీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని, పార్టీ అధినేత జగనన్న అండగా ఉంటారని పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నా రన్నారు. సోషల్ మీడియా వారిని వదిలిపెట్టడం లేదని వారిపై కూడా అక్రమ కేసు పెడుతున్నా రన్నారు.ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదన్నారు. వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుం దని కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయమన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేయవచ్చన్నారు. డీబీ.డబ్ల్యూ ఈవైయస్ఆర్సీపీ. కామ్ అనే వెబ్‌సైట్‌లో కాని, 040-49171718కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 13, అక్టోబరు 2025

ఆర్‌ఎస్‌ఎస్ హిందూ స్థాపన మూలాల బలోపేతమే

▶▶రాష్ట్రీయ స్వయం సేవక్.... 24 శాఖలతో పునాది
▶▶గోరంట మాధవరాయ ఆలయ రంగంలో... ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి వేడుకలు
▶▶ముఖ్యఅతిథిగా హాజరైన వక్త కిషోర్ జి, బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్

విశాలాంధ్ర-గోరంట్ల: దేశవ్యాప్తంగా హిందుత్వ సమాజాన్ని బలోపేతం చేయడం కోసమే రాష్ట్రీయ స్వయంసేవక్ ఉద్భవించిందని ఆర్‌ఎస్ ఎస్ వక్త కిషోర్‌జి అభిప్రాయపడ్డారు. ఆర్‌ఎస్ ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోరంట్ల పట్టణంలోని మాధవరాయని ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆర్‌ఎస ఎస్ వక్త కిషోర్ జి, బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ జెండా ఆవిష్కరణ అనంతరం వక్తలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందుత్వం బలోపేతం కోసం ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించబడిందని అనంతరం 24 శాఖలతో విస్తరించబడిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ సైతం స్థాపించబడిందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు దేవి స్వామి, హరినాథ్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు విద్యా మందిర్ నరసింహులు, జవులి లక్ష్మీనారాయణ,బైసాని శ్రీనివాస్ గుప్తా, అన్నపూర్ణ ఆదినారాయణ, బిజెపి నాయకులు పూల గంగాధర్, శంకర్ రెడ్డి,నాగరాజ్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీ దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పరుగు.. పల్లె నుంచే అడుగు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: పల్లెల్లో వందశాతం స్వచ్ఛత సాధన దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్ర గ్రామీణాభి వృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ అమలుకు రంగం సిద్ధమైంది. కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్లను (సీఆర్పీలను) ఇందులో భాగస్వాములను చేయనున్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన సీఆర్పీలకు ప్రత్యేక శిక్షణా తరగతలు నిర్వహించారు. ప్రతి వెయ్యి కుటుంబాలకు ఒక సీఆర్పీని నియమించారు. గృహాలకు వెళ్లి ఇంట్లో ఉత్పత్తయ్యే చెత్తను వేరుచేయడంపై గృహస్థులకు అవగాహన కల్పించనున్నారు. రోజూ 50 కుటుంబాలను కలసి అన్నింటినీ వివరిస్తారు. 20 రోజుల్లో వెయ్యి కుటుంబాలను కలసి పనిచేసినందుకు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం ఇస్తారు.ఉత్తమ సేవలందించే సీఆర్పీలకు ప్రోత్సాహకాలు అందించనున్నారు. 2026 జనవరిలో తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో వీరి స్వచ్ఛత పనులను పరిశీలించనున్నాయి. తడి, పొడి చెత్త వేరుచేసి హరిత రాయబారులకు (గ్రీన్ అంబాసిడర్స్‌కు) అందించే

ప్రక్రియలో ప్రగతిని మధిస్తారు. సంతృప్తికరమైన సేవలందించినవారికి ఫిబ్రవరిలో ప్రోత్సాహకాలు అందించనున్నారు.

గోరకాటి పురుషోత్తం రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమతులైన ధర్మవరం కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డిని వైయస్సార్సీపీ నాయకులు వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సహకారంతో పట్టణానికి చెందిన గోరకాటి పురుషోత్తం రెడ్డికి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవిని కట్టబెట్టారు. గోరకాటి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ వైయస్సార్సీపీ ఇన్చార్జ్ గూండా ఈశ్వరయ్య, నాయకులు పల్లా రామాంజి, నారాయణస్వామి, దాసరి రాము, మహేష్, షాకీర్ ,నూర్ మహమ్మద్, నరేష్, శీన తదితరులు పాల్గొన్నారు.

మెట్టు గోవింద్ రెడ్డిని పరామర్శించిన నాయకులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అనారోగ్య కారణంగా బెంగళూరులో ఆసుపత్రి నుండి ట్రీట్మెంట్ తీసుకుని , డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన సందర్భంగా ఆదివారం బెంగళూరులో తమ నివాసం నందు మెట్టు గోవిందరెడ్డి ని బొమ్మనహాల్ వైసీపీ మండల నాయకులు పరామర్శించినారు., మండల కన్వీనర్ రామాంజనేయులు మాట్లాడుతూ.. మెట్టు గోవిందరెడ్డి ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, జడ్పిటిసి లోకేష్ సర్పంచ్ కృష్ణ ప్రభాకర్ గౌడ నుంకేష్, నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ రవీందర్ రెడ్డి శివయ్య వంశీ రాజప్ప తదితరులు పరామర్శించారు.

ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-శెట్టూరు: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏర్పడి ఒక శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉరాల కుమార్, నరేష్ రెడ్డి,హాజరై ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కష్టనష్టాలను ఓర్చుకుని ప్రాణత్యాగాలతో ఆర్ఎస్ఎస్ ను పటిష్టం చేసిన ఎందరో కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ దేశ సేవకు క్రమశిక్షణకు మారుపేరని తెలియజేశారు ఆర్ఎస్ఎస్ దేశ సేవలో వివిధ రకాల క్లిష్ట సమయాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాల్గొనిందని దేశంలో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించిందని.. ఈరోజు ఆర్ఎస్ఎస్ దాదాపు 40అనుబంధ సంస్థలను కలిగి దేశ విదేశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. భారతదేశం విశ్వ గురు స్థానం చేరి, దేశం పునర్వైభవం పొందాలని ఇది వ్యక్తి నిర్మాణం ద్వారానే సాధ్యమని అందుకే భారతదేశంలోని పౌరులకు దేశభక్తి నిస్వార్థ సేవ క్రమశిక్షణ లాంటి ఉత్తమ లక్షణాలను ఆర్ఎస్ఎస్ అలవారిస్తోందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్,తేప్పమయ్య, ఆర్ఎస్ఎస్ సభ్యులు నగేష్, వీరేంద్ర, రాయంపల్లి నవీన్ రెడ్డి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ తండ్రి మృతి

నివాళులర్పించిన వైసీపీ ఇన్‌చార్జ్

విశాలాంధ్ర-గుడిబండ: ముదిగొండ మండల కేంద్రంలోని వైసిపి నాయకుడు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ తిప్పేస్వామి తండ్రి హనుమప్ప అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో పలువురు సంతాపం తెలిపారు.

రండి కదలి రండి వైసిపి ర్యాలీ

ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విడపనకల్లు: కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికార దుర్వినియోగానికి నిరసనగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువనేత వై.ప్రణయ్ రెడ్డి పిలుపుమేరకు రేపు ఉదయం 9:00 గంటలకు అనంతపురం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి ఎస్పీ ఆఫీస్ వరకు జరిగే వైయస్సార్సీపి ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయడం కొరకు విడపనకల్ మండల వ్యాప్తంగా ఉన్న వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ మెంబర్లు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు పెద్ద ఎత్తున హాజరై కూడేరు సిఐ చేస్తున్న దౌర్జన్యాలను ఎండగడుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరిన విడపనకల్లు మండల ఎంపీపీ కరణం పుష్పావతి భీమరెడ్డి, మండల కన్వీనర్ కురుబ రమేష్ పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - హిందూపురం : అనారోగ్యానికి గురై ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటుందని, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద 69 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 45 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బాధితుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు. కొంతమంది ప్రమాదాల గురికాగా, మరి కొంతమంది అనారోగ్యానికి గురై లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న తమకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం అందించి, ఆదుకోవడం చాలా సంతోషకరమని బాధితులు పేర్కొంటూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన జేబీవుల ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. వివరాల్లోకి వెళితే వైసీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన డిజిటల్ బుక్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొని తన స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో పలారం క్రాస్ సమీపంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడున్న స్థానికులు గుడిబండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సూచనల మేరకు గౌడ్ వాహనంలో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.డాక్టర్లు చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందినట్లు మండల అధ్యక్షుడు యంజర్ గౌడ్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప,జిల్లా కార్యదర్శి జీబి శివకుమార్, గుడిబండ సర్పంచ్ కరుణాకర్ గౌడ్, మాట్లాడుతు జేబీవుల గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని అలాగే వైఎస్ఆర్ సీపీ పార్టీ కి తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు.

గుడిబండ వైసీపీ మండల అధ్యక్షుడు యంజర్

ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-పామిడి: ఆర్ఎస్ఎస్ తన వందేళ్ల శతాబ్ది ఉత్సవాల ఆనందోత్సాహాలను పామిడి పట్టణంలో నిండుగా ప్రదర్శించింది. ఆదివారం సాయంత్రం, యువ స్వయం సేవకులు నిర్వహించిన 300 బైక్ తో భారీ ర్యాలీతో పట్టణం మొత్తం దేశభక్తి నినాదాలతో హోరెత్తింది.ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు సరస్వతి విద్య మందిరం నుంచి ఈ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. ఆర్ఎస్ఎస్ సంస్థ మొదలై 100 ఏళ్లు అవుతున్న సందర్భంగా, తమ దేశభక్తిని, ఐక్యతను ప్రజలకు చూపించడానికి, అందరిలో మంచి ఆలోచనలు, సేవ చేయాలనే స్ఫూర్తిని పెంచడానికి ర్యాలీ చేశామని ఆ సంస్థ కార్యకర్తలు నగరూరు విశ్వనాథ్, జోజోడే కుమార్ తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న స్వయం సేవకులు ఉద్వేగంగా "జై శ్రీరామ్," "జై భారత్ మాత" వంటి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

ఘనంగా గార్మి పండగ వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోటవీధిలో జెండా కట్ట వద్ద ఆదివారం గార్మి పండుగను హిందూ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆయనతో పాటుజూటూరు భాస్కర్ రెడ్డి, నిట్టూరు చలపతి రెడ్డి, కల్లమడి కర్ణాకర్, బాల బద్దెన్న స్వామి, (స్వాములు) వెంకటేష్ ,చలపతి ,దాదాభాష ,నూర్ భాష ,చాంద్ భాష ,పాల్గొన్నారు.

పోలీస్ కమీషనర్‌ని కలిసిన గోవిందరాజు

విశాలాంధ్ర-రొళ్ల: హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.పి.సజ్జనార్ ని శనివారం మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త జి.గోవిందరాజు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు.హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో అయనను కలిసి శివుని ప్రతిమను బహుకటించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం తదితర విషయాలను జి.గోవిందరాజును అడిగి తెలుసుకొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని దేమకైతే పల్లి, వై గొల్లపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు నాగరాజు యాదవను ముఖ్య అతిథిగా ఆహ్వానించి దుశాల్వతో సన్మానించి సత్కరించారు. అనంతరం వాల్మీకి మహర్షిని పల్లకీలో ఊరేగింపు నిర్వహించారు హాజరైన వారందరికీ తీర్థ ప్రసాదములతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: అయ్యప్ప స్వామి గుడి వద్ద ఆదివారం సంతకు వచ్చినటువంటి గ్రామీణ వాసులకు, పేదలకు, యాచకులకు,,నారాయణ సేవలో భాగంగా సుమారు 200మందికి అన్నదానం, త్రాగునీరు అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలు సహకరించి మాకు సేవా భాగ్యం కలిగించినటువంటి వీరికి,వీరి కుటుంబ సభ్యులకు, భగవాన్ బాబా వారి యొక్క అనుగ్రహ ఆశీస్సులు కలిగి ఆయుదారోగ్యలు కలగాలని కోరుకుంటున్నామని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని 84 గ్రామాలు దాదాపుగా 27 వేల జనాభా గల చిలమత్తూరు మండలంలో అభివృద్ధి, సమస్యలపై ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో సీనియర్ నాయకులైన రంగారెడ్డి, అంజనప్ప, బేకరీ గంగాధర్, అశ్వత్థప్ప, నందీష్, బాలాజీ, తదితర నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలోని వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.